వార్త

# విద్యార్థుల భవిష్యత్తే తమ కళాశాల ధ్యేయం

- ఎస్వీఐటీ, జైన్ వర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24న మెగా జాబ్‌మేళా
- ఎస్వీఐటీ ఛైర్మన్ సి.సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ సి.చక్రధర్‌రెడ్డిలు వెల్లడి



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్వీఐటీ వైస్ ఛైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి



మెగా జాబ్‌మేళా పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో నిరుపేద విద్యార్థుల జీవితాల్లో అశలు వెద జల్లుతూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ సమాజంలో తగిన గుర్తింపును పొందామని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్వీ డిగ్రీ కళాశాల ఛైర్మన్ సి.సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ సి.చక్రధర్‌రెడ్డిలు తెలిపారు. మండల పరిధిలోని హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ కళాశాలలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు. ఎస్వీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 24న ఎస్వీఐటీ కళాశాలలో మెగా ఉద్యోగ(జాబ్) మేళాను నిర్వహించనున్నామని దేశంలో పేరుపొందిన ప్రముఖ 22 కంపెనీలకు పైగా పాల్గొంటున్నాయన్నారు. జాబ్‌మేళాలో 2015, 2016, 2017సంవత్సరాలతోపాటు ఇంజినీరింగ్, మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. వీటిలో క్యాప్‌జెమినీ, ఈ-కన్‌స్ట్రక్షన్స్, ఇన్ఫోసిస్, కార్వీ, వెర్టెక్స్, టెక్రా, స్పందన మొదలగునవి ఉన్నాయన్నారు. జాబ్‌మేళాలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఏడాదికి రూ.1.7లక్షల నుంచి 3.7లక్షల వేతనం లభిస్తుందన్నారు. సబ్జెక్టుల్లో నైపుణ్యంతోపాటు సమాజంలో చోటుచేసుకునే నిరంతర పరిణామాలపై పట్టున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసేందుకు ఇది దోహదపడుతుందన్నారు. అనంతపురం నుంచి ఎస్వీఐటీకి బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.సూర్యశేఖర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

